మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :284 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 15-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



## వాటి జోలికి వెళ్తే రంగు పడుద్ధి

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తే రంగు పడుద్ది. యస్. పోలీస్ సింగం వార్నింగ్ ఇది. భద్రం బీకేర్‌ఫుల్ బ్రదరూ%ూ%బెట్టింగు జోలికి వెళ్లకుండా ఉండడం బెటరూ అంటూ సలహా ఇస్తున్నారు మన ఖాకీ సింగం. ఆయన యూనిఫామ్‌లో ఉన్నా, లేకున్నా, సమాజ హితమే తన అభిమతం అంటూ ముందుకు సాగుతున్నారు. బెట్టింగ్ యాప్స్ భరతం పడుతున్నారు.ఇటీవల కాలంలో ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్%ూ% తనదైన శైలిలో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. యూత్‌ని లక్ష్యంగా చేసుకుని బెట్టింగ్ యాప్‌ల వైపు మళ్లించే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సజ్జనార్ సూచిస్తున్నారు. తన ట్వీట్లకు ఇన్‌ఫ్లుయెన్సర్స్‌ను ట్యాగ్ చేసి పోలీసులను అలర్ట్ చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులు బెట్టింగ్ యాప్ ప్రమోటర్లకు తగిన బుద్ధి చెబుతున్నారు. దీంతో వైజాగ్ పోలీసులు లోకల్ బాయ్ నానీని అరెస్ట్ చేసి లోపలేశారు. అలాగే సూర్యాపేటకు చెందిన భయ్యా సన్నీ యాదవ్‌కి కూడా పోలీస్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు.సజ్జనార్ చొరవతో పోలీసులు బెట్టింగ్ యాప్‌లపై సీరియస్‌గా దృష్టి సారించడంతో%ూ%తెలుగు రాష్ట్రాల్లోని ఇన్‌ఫ్లుయెన్సర్స్%ూ%. తమ సోషల్ మీడియా ఖాతాల్లోని బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ వీడియోలను తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బెట్టింగులపై ఓ కన్నెయ్యాలని పోలీసులను నెటిజన్లు కోరుతున్నారు. ఇక బెట్టింగ్ భూతం వల్ల చాలామంది అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు. బెట్టింగ్ ను అరికట్టేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలంటున్నారు సీనియర్ ఐపీఎస్ సజ్జనార్.

## తమిళనాడు సీఎం స్టాలిన్‌పై కిషన్ రెడ్డి ఫైర్




తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం చేసిందేం లేక.. ప్రజల దృష్టిని మళ్లించడానికి డీలిమిటేషన్‌పై మీటింగ్ అంటూ కొత్త సమస్యలను లేవనెత్తుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని, ఈ అంశంపై చర్చించేందుకు ఆయన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన పార్టీల నేతలతో ఓ మీటింగ్ ఏర్పాటు చేయబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆహ్వానాలు పంపారు. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ.. స్టాలిన్‌పై విమర్శల వర్షం కురిపించారు. ఆయన మాట్లాడుతూ.. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఈ 4 సంవత్సరాలలో స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే భారీ అవినీతి, శాంతిభద్రతలలో భారీ వైఫల్యాలు, పన్నులు, విద్యుత్ ఛార్జీల పెంపుదలతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని, ఈ అంశాలను పక్కదారి పట్టించడం తప్పా ఇంకేం చేయడం లేదని అన్నారు. రూ. 1,000 కోట్ల విలువైన లంచాలకు సంబంధించిన పత్రాలను వెలికితీసిన తర్వాత తమిళనాడులో మద్యం సరఫరా చేసే కంపెనీలపై జరుగుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడుల నుండి దృష్టిని మళ్లించాలని డీఎంకే డీలిమిటేషన్‌పై మీటింగ్ పెడుతోందన్నారు. జాతీయ విద్యా విధానాన్ని మసకబారడానికి డీఎంకే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవలె తమిళనాడు రాష్ట్ర బడ్జెట్ 2025-26 సందర్భంగా రూపాయి చిహ్నం స్థానంలో తమిళ భాషలో ఆర్‌ఎస్ అని పెట్టడం రాజ్యాంగాన్ని ధిక్కరించడమే అన్నారు. డీలిమిటేషన్ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలే లక్ష్యం.

వరంగల్: వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తుమందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది.హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వారంతా పాఠశాల బాలికలే లక్ష్యంగా దారుణాలకు పాల్పడ్డారు. వరంగల్?లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించే కిలేడీ స్కూళ్లకు వెళ్లే బాలికలతో పరిచయం పెంచుకునేది. అలా ఎంపిక చేసుకున్న బాలికలకు రోజూ మాటలు కలిపి తాను మంచిదాన్నని నమ్మించేది. బాగా పరిచయం ఏర్పడిన తర్వాత బయటకు వెళ్దామని చెప్పి కిడ్నాప్ చేసేది. అనంతరం బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్?కు టచ్లో ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగించేది. వారంతా డ్రగ్స్ మత్తులో ఉన్న బాలికపై అత్యాచారం చేసి కామవాంఛలు తీర్చుకునే వారు. అనంతరం బాలికను తిరిగి ఆ మహిళకు అప్పగించేవారు. ఈ విధంగా బాలికలను వివిధ జిల్లాలకు సైతం కిలేడీ తిప్పేదని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే రెండ్రోజుల క్రితం మిల్స్ కాలనీలో ఓ బాలిక కిడ్నాప్ అయ్యింది. చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రెండ్రోజుల 2లో




## తెలంగాణ గ్రూప్ -3 ఫలితాలు విడుదల




హైదరాబాద్, మార్చి 14: తెలంగాణ గ్రూప్-3 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 1,365 గ్రూప్-3 సర్వీసుల పోస్టుల భర్తీకి కోసం టీజీపీఎస్సీ రాత పరీక్షలు నిర్వహించగా.. ఈరోజు ఫలితాలను రిలీజ్ చేసింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈ పోస్టుల కోసం 5.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 50.24 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరయ్యారు. 2లో

## ఈ ఏడాది ఎండలు భయంకరమే..

భాస్కరుడు బెంబేలెత్తిస్తున్నాడు! బయటకొచ్చారా%ూ% మాడు పగిలిపోద్ది అంటూ డేంజర్ బెల్స్ మోగిస్తున్నాడు. కాదుకూడదని బయట అడుగుపెడితే%ూ% సుర్రు సుమ్మైపోద్దంటూ ఉదయం తొమ్మిది గంటల నుంచే చుక్కలు చూపిస్తున్నాడు. సాయంత్రమైనా భూమి సెగలు పొగలు కక్కుతూనే ఉంది. మే నెల వచ్చిందా? అని చూస్తే, క్యాలెండర్ మార్చి కూడా దాటలేదు. ఫిబ్రవరి నుంచి మొదటి నుంచే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. ఇక ఈ నెల మొదటి వారం నుంచే వేడి పెరుగుతోంది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడే ఈ రేంజ్ లో ఎండలు ముదిరితే.. ముందు 2లో

## హెూలీ ముసుగులో గంజాయి విక్రయం.

హైదరాబాద్: హెూలీ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. ఉదయం నుంచీ రంగులు చల్లుకుంటూ వేడుక చేసుకుంటున్నారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు హెూలీ సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఇక, మహానగరం హైదరాబాద్ విషయానికి వస్తే.. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు భిన్న సంస్కృతుల్లో హెూలీ జరుపుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇదే అదునుగా అక్రమార్కులు తమ బుర్రలకు పదును పెడుతున్నారు. హెూలీ వేళ డ్రగ్స్ అమ్మేందుకు సరికొత్త ప్రణాళికలు రచిస్తున్నారు. రంగంలోకి దిగిన నగర పోలీసులు అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు.హైదరాబాద్ లోయర్ దూల్పేట్ మల్చిపురాలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకుంటున్నారు. చిన్నా, పెద్దా, ఆగ, మగ అంతా కలిసి రంగులు చల్లుకుంటున్నారు. ఇదే అదునుగా గంజాయి విక్రేతలు కొత్త దారులు వెతికారు. ఈ మేరకు కుల్ఫీ ఐస్ క్రీమ్, బర్ఫీ స్వీట్, సిల్వర్ కోటెడ్ బాల్స్‌లో గంజాయి పెట్టి విక్రయాలు ప్రారంభించారు. అయితే డ్రగ్స్ విక్రయంపై సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. 2లో



# హెూలీ ముసుగులో గంజాయి విక్రయం.

ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టి కుల్ఫీ ఐస్ క్రీమ్ అమ్మే సత్యనారాయణ సింగ్ అనే వ్యక్తి పట్టుకున్నారు. నిందితుడి నుంచి గంజాయితో తయారు చేసిన కుల్ఫీ ఐస్ క్రీమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బర్ఫీ స్వీట్, సిల్వర్ కోటెడ్ బాల్స్‌నూ సీజ్ చేశారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా నిందితుడు వాటిని తయారు చేసిన విధానం చూసి పోలీసులే అవాక్కయ్యారు. కాగా, సత్యనారాయణను అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారి అంజిరెడ్డి తెలిపారు. సాధారణ సమయాలు, పండగల వేళ డ్రగ్స్ కొనుగోలు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, జీవితాలను నాశనం చేసుకోవద్దని అంజిరెడ్డి సూచించారు.

# తెలంగాణ గ్రూప్ -3 ఫలితాలు విడుదల

గ్రూప్–3లో టాప్ ర్యాంకర్(పురుషులు) 339.24 మార్కులు, గ్రూప్–3లో మహిళా టాప్ ర్యాంకర్‌కు 325.15 మార్కులు వచ్చాయి. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in ద్వారా చెక్ చేసుకోవచ్చిన టీజీపీఎస్సీ అధికారులు కాగా.. ఈ నెలలోనే గ్రూప్ 1, గ్రూప్ –2 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం ఈనెల 10, 11 తేదీల్లోనే గ్రూప్ 1 మెయిన్ ఫలితాలు, గ్రూప్–2 రాత పరీక్షల మార్కులను టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్–1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్ –1 ఫలితాలను మార్చి 10న టీజీపీఎస్సీ విడుదల చేసింది.

# ఘనంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కుక్కల రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు



మేడిపల్లి మార్చి 14( నమస్తే హైదరాబాద్):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు,శ్రీ వైష్ణవి అసోసియేషన్ అధ్యక్షుడు కుక్కల రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి బిక్షపతి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు కలిసి రాజు ముదిరాజ్ కు పుష్పగుచ్ఛం అందజేసి,

శాలువాతో ఘనంగా సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, శ్రీ వైష్ణవి అసోసియేషన్ కమిటీ సభ్యులు మరాటి మత్స్యగిరి,కుక్కల స్వామి, వెంకటేష్,రాజు యాదవ్, సాయికిరణ్,రాజు,చందు, కిట్టు,అనిల్,వాసు,రాము,అఖిల్,ఓంకార్,ప్రణయ్,నవీన్, ప్రవీణ్,సాయి చరణ్, యశ్వంత్,మధు,కిరణ్,బాలు,లక్ష్మి ప్రసాద్,రాము,కుమార్, రమేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞత సభను జయప్రదం చేయాలి

## రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 14:
తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అధ్యక్షతన ఈనెల 16న జరిగే కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కోరారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఇట్టి సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల బుచ్చిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,నాగారం మండల అధ్యక్షుడు తోడుచు లింగయ్య, మద్దిరాల అధ్యక్షుడు అవిలమల్ల యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ము జోహార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్,జిల్లా నాయకులు దాసరి శ్రీను,కలకొట్ల మల్లేష్, మాచర్ల అనిల్, బొడ్డు వెంకట్,మంగళపల్లి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలకు వెళ్లే విద్యార్థినిలే లక్ష్యం.

తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి వచ్చేసింది. ఈ విషయం పోలీసులకు తెలపగా బాలికను ఆరా తీశారు. నిన్ను ఎవరు తీసుకెళ్లారు, ఎక్కడికి తీసుకెళ్లారంటూ పలు ప్రశ్నలు సంధించారు. ఓ మహిళ తనకు కొన్ని రోజుల క్రితం పరిచయం అయ్యిందని, బయటకు వెళ్దామని చెప్పి తీసుకెళ్లిందని వెల్లడించింది. అనంతరం మత్తుమందు ఇచ్చిందని ఆ తర్వాత ఏం జరిగింతో తెలియదంటూ చెప్పుకొచ్చింది. ఈ మేరకు సదరు బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లిన ఖాకీలు వైద్య పరీక్షలు చేయించారు. దీంతో డ్రగ్స్ పాజిటివ్?గా తేలింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కిలేడీ గ్యాంగ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు భయంతో వణికిపోతున్నారు. ఒంటరిగా పిల్లలను పాఠశాలలకు పంపించాలంటేనే బెంబేలెత్తుతున్నారు. ఒక్క వరంగల్ నగరమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లు ఇంకేమైనా ఉన్నాయా? అనే ఆలోచనలో పడ్డారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి గ్యాంగ్?లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఈ ఏడాది ఎండలు భయంకరమే..

ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాలు నిప్పుల గుండంగా మారిపోయాయి. తెలంగాణలో మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో ఎండ తీవ్రతతోపాటు వడగాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ జిల్లాల్లో ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉంది.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఎండలు ఠారేతిస్తున్నాయి. ముఖ్యంగా కేరళలో అతినీలలోహిత కిరణాలు తీవ్రత తీవ్రరూపం దాల్చాయి. వాతావరణ కాలుష్యం, ఓజోను పొరకు రంధ్రాలు తదితర కారణాలతో యూవీ ఇండెక్స్ 'అత్యంత ప్రమాదకర కేటగిరీ'లోకి చేరింది. దీంతో కేరళలోని పలు జిల్లాలో ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఆ జిల్లాలో అతినీలలోహిత కిరణాలు అధికస్థాయిలో ఉన్నట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పలు ప్రాంతాల్లో ఇది 11 పాయింట్లుగా నమోదైంది. '11' దాటితే అత్యంత ప్రమాదకర కేటగిరీలోకి చేరినట్లు లెక్క. యూవీ కిరణాల తీవ్రత పెరిగే కొద్దీ ఓజోన్ పొర మందం తగ్గుతుంది. మనుషుల్లో చర్మ సంబంధిత సమస్యలు, కళ్ల రుగ్మతలకు కారణమవుతాయి. చర్మ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అతినీలలోహిత కిరణాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు దీని ప్రభావం ఉంటుందని తెలిపింది. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, మత్స్యకారులు, వాహనదారులు, పర్యాటకులు, చర్మ, కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు నేరుగా అతినీలలోహిత కిరణాల బారినపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి వెళ్లేటప్పుడు నూలు దుస్తులు, గొడుగులు, టోపీలు, కంటి అద్దాలు వంటివి ధరించాలని సూచించింది.

# శ్రీ వానకొండ గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## ఘన స్వాగతం పలికిన మండల ప్రజలు

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామపంచాయతీ పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వాన కొండయ్య జాతర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. స్వామివారి కళ్యాణ మహెూత్సవం నీ కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. తలంబ్రాలు మకర తోరణం తో గ్రామ పద్మశాలిలతో కలిసి స్వామివారికి ట్రాక్టర్ పై అమర్చిన మగ్గంపై వస్త్రాలు నేసుకుంటూ పురవీధుల గుండా ఊరేగింపుగా బయలుదేరి గుట్ట వద్ద కళ్యాణోత్సవానికి హాజరైనారు. గ్రామ మహిళలు కోలాటాలతో డప్పు కళాకారులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దేవాలయ ప్రధాన అర్చకులు సంపత్ కుమారచార్యులు, రంగాచార్యులు ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి కల్యాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పరిసర ప్రాంత గిరిజనులు ఎమ్మెల్యేను హెూలీ ఆడాలని కోరగా వారితో సాంప్రదాయ నృత్యాలు వేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి మరియు గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు.

అలాగే నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయి. సంస్కృతి, సంప్రదాయాలను రక్షించుకోవడానికి ఇలాంటి ఉత్సవాలు చాలా అవసరం" అని అన్నారు.





కళ్యాణ మహెూత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయబడింది. వేలాది మంది భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు వేడుకను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించారు.

ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు..

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ మార్చి 14(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (15.03.25) ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం 1400 నుంచి 1430 వరకు విద్యుత్ అంతరయ ప్రాంతం, బాలాజీ నగర్. 1430 నుంచి 1500 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతం, చందుపట్ల గూడ, ఎదులాబాద్. 1500 నుంచి 1630 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతం, కే ఎల్ ఆర్ నగర్. పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (15.03.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1300 నుండి 1330 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొర్రెముల్ల విలేజ్ కాలనీస్, చౌదరిగుడా విలేజ్, వెంకటాపూర్ విలేజ్, మక్త విలేజ్, తెనుగుడం విలేజ్, 2 బి హెచ్ కే, బాలాజీ నగర్, సుప్రభాత్ టౌన్షిప్, ఓయూ కాలనీ, కొర్రెముల ఎక్స్ రోడ్, మధ్యాహ్నం1500 నుండి 1630 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు సప్తగిరి కాలనీ, రేవతి రైస్ మిల్లు, నారపల్లి వీకర్ సెక్షన్, ఏరియా నియర్ అంజనీ స్కూల్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల ఎక్స్ రోడ్, అశోక్ లేలాండ్ షోరూం, తాజా ఫుడ్స్ పక్కన, పోచారం అగ్రికల్చర్ ఏరియా, మధ్యాహ్నం1530 నుండి 1600 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు ఆర్జికే బ్లాక్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరల్డ్ హైట్స్, సూర్య నగర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీ రామారావు గారి పిలుపుమేరకు మాజీ మంత్రివర్యులు మల్లారెడ్డి ఆదేశానుసారం గురువారం శాసనసభలో తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం కేసీఆర్ కు వెన్ను దన్ను గా ఉండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నిరంతరం కృషి చేసిన సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి గారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేసినందుకు నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వం జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీలో సస్పెండ్ చేసినందుకు నిరసనగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యులు మంద సంజీవరెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మీసాల కృష్ణ



,మాజీ మేయర్ సామల బుచ్చి రెడ్డి , బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, కొత్త రవి గౌడ్ , కాటపల్లి రామచంద్ర రెడ్డి , బాన్ దారం శ్రీధర్ గౌడ్ , బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జిలు బి ఆర్ఎస్ పార్టీ దివియల్ అధ్యక్షులు బి ఆర్ఎస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు

# హెూలీ సందర్భంగా వెహికల్ చెక్ నిర్వహించిన పోలీసులు

ఘట్కేసర్ మార్చి 14 (నమస్తే హైదరాబాద్)



మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మాధవరెడ్డి ఫ్లైఓవర్ వద్ద హెూలీ పండుగ సందర్భంగా వెహికిల్ చెక్ నిర్వహించిన ఎస్హెచ్ఓ పరశురాం.

వారు మాట్లాడుతూ టు వీలర్ ని మైనర్ బాలులకు ఇవ్వకూడదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, బండికి సంబంధించిన పేపర్లు తమ వెంట ఎప్పుడూ తెచ్చుకోవాలని అన్నారు. ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు...




## మేడిపల్లి తహసీల్దార్ హసీనా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్ ఫిర్యాదుతో విధులకు అటంకం కల్గించిన ఇద్దరిపై కేసులు...

మేడిపల్లి,మార్చి14(నమస్తే హైదరాబాద్) : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హసీనా అన్నారు.మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 63/28 నుండి 63/39 వరకు గల ప్రభుత్వ భూమిని అక్రమించి ఇంటి నిర్మాణం చేశారు. ప్రభుత్వ భూమిని అక్రమణపై ఫిర్యాదుతో తహసీల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఆర్ఐ రాకేష్ పరిశీలించి ఇంటిని కూల్చివేశారు.దీంతో అక్రమదారులు జెసీబీకి అడ్డు వచ్చి దుర్భాషలాడుతూ ఆర్ఐ,రెవిన్యూ సిబ్బందిని అడ్డగించారు.దీంతో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేశామని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గొవింద్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు తహసీల్దార్ హసీనా మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించమన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.దళారులను నమ్మి ప్రభుత్వ భూముల్లో స్థలాలు కొనవద్దని తెలిపారు.

# పోలీస్ స్టేషన్ లో ఘనంగా హెూలీ సంబరాలు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ప్రతి సంవత్సరం పౌర్ణమి రోజున హెూలీ పండుగ జరుపుకుంటారు. శుక్రవారం స్నేహితులు బంధువులు ఒక దగ్గర చేరి రంగులు చల్లుకుంటూ. కోలాటాలతో సందడి చేశారు. అంతేకాకుండా సాంప్రదాయ నృత్యాలు చేస్తూ భగవంతుని సేవలో మునికి తేలుతుంటారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆనవాయితీ కొనసాగుతూ వస్తుంది. ఈ పండుగ ద్వారా చిన్న పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (నమస్తే హైదరాబాద్): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సెషన్ నుంచి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నీ సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ పిలుపుమేరకు ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి ధర్నా నిర్వహించు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు పోలీసులు అడ్డుకుని వారిని అరెస్ట్ చేశారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీశ్వర్ రెడ్డిని ప్రభుత్వం కుట్రపూరితంగానే సస్పెండ్ చేసిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, మహిపాల్ రెడ్డి నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, బద్రుద్దిన్, బాబు యాదవ్ , మనెమ్మ,భాస్కర్, బాల



కృష్ణ, నర్సింగ్ రావు, పిట్టల నరేష్ , మధు సుదన్ రెడ్డి, మోహన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రధాన చౌరస్తాలో ఘనంగా హెూలీ పండుగ సంబరాలు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలలో శుక్రవారం హెూలీ పండగ ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎనలేని ఆనందపడతారు. అలాంటి హెూలీ పండగ రోజు చిన్న పెద్ద లేకుండా గ్రామాలలో రంగులు వేసుకుంటూ హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు మోదుగ పువ్వుతో తయారుచేసిన రంగులను ఒకరికి ఒకరు చల్లుకుంటూ ఆనందంగా హెూలీ జరుపుకున్నారు. ప్రధాన చౌరస్తాలో హెూలీ పండుగను అందరూ ఆనందంగా సరదాగా గడిపారు.

# ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## స్వామి వారి రథాన్ని తాడు లాగి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





నమస్తే హైదరాబాద్ : శ్రీ శ్రీ శ్రీ ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు.శుక్రవారం స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హాసన్ పర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఎర్రగట్టు గుట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే స్వామి వారి రథాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి తాడు లాగి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ఎర్రగట్టు గుట్ట దేవస్థానం ధర్మకర్తలను శాలువా కప్పి సత్కరించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ సంబరాల్లో మాజీమంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ):బోయిన్ పల్లి లోని తన నివాసంలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. డప్పు కొడుతూ, చిన్నపిల్లలను ఉత్సాపరుస్తూ డాన్సులు వేస్తూ తన సతీమణికి రంగులు పూసి హెూలీ వేడుకల్లో మల్లారెడ్డి పాల్గొన్నారు.తెలంగాణ ప్రజలు సుఖశాంతాలతో ఉండాలని మల్లారెడ్డి కోరారు.



## సంతోషంగా దివ్యాంగులు,అనాధ పిల్లలు, వృద్ధులతో హోలీ సంబరాలు

# కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ హోలీ

## అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి





నమస్తే హైదరాబాద్ : :పిల్లలకు,పెద్దలకు ఎంతో ఇష్టం పండుగ హోలీ అని కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని, ఇలా దివ్యాంగులు,అనాధ పిల్లలు,వృద్ధుల మద్య హోలీ పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ మెంబర్,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు.శుక్రవారం హన్మకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం, ఆనంద నిలయం పిల్లలతో డాక్టర్ అనితా రెడ్డి హోలీ సంబరాలు జరుపుకున్నారు.అదేవిదంగా సుబేదారిలోని దివ్యాంగుల బాలికల ఆశ్రమం భీమారంలోని లార్డ్ వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులతో కూడా హోలీ పండుగ జరుపుకున్నారు.ఈ సందర్బంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ రసాయనాలు లేని సహజ రంగులతో ఒకరికొకరు రంగులు పూసుకొని,హోలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ రసాయనాలు లేని సహజ హెర్బల్ రంగులతో ఆడుకోవాలని,గుడ్లను విసరడం, ఇతర ద్రవాలు విసరడం చేయవద్దని,రసాయనాలు కలిగిన రంగులు ఉపయోగిస్తే చర్మ వ్యాధులు వస్తాయని ఒక్కొక్కసారి రంగులు కళ్లలో పడి కళ్లు పోయే ప్రమాదం ఉంటుందని జాగ్రత్తలు తీసుకుంటే పండుగ సంబరంగా ఉంటుందని,అందరూ ఆరోగ్య కరమైన పండుగ జరుపుకోవాలని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.పండుగ అంటే మనం మాత్రమే ఆనందంగా ఉండడం కాదని పదిమందిని సంతోషపెట్టడమని అన్నారు.పిల్లలు,వృద్దల సంతోషం చూసి ఎంతో సంతృప్తి కలిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బండా రామలీల,కోడం కళ్యాణ్, నాగరాణి,నరేష్,పిల్లలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్,ప్రజాప్రతినిధులతో జర్నలిస్టుల హోలీ సంబరాలు





నమస్తే హైదరాబాద్ : :నిత్యం వార్తల సేకరణలో నిమగ్నం అయ్యే జర్నలిస్టులు హోలీ పండుగ వేళ సరదాగా సంబరాల్లో మునిగి తేలారు. వర్ధన్నపేట నియోజకవర్గ జర్నలిస్టులు శుక్రవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.హోలీ పండుగను ప్రతి ఒక్కరు స్నేహ పూర్వకంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో మొదటగా వర్ధన్నపేట ఎస్ఐ రాజు,పోలీసు సిబ్బందికి,వివిధ హోదాలో ఉన్న రాజకీయ నాయకులు పిఏసిఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు వెంకన్న,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి,నాయకులు వేణు గోపాల్ రావు,బేతి సాంబయ్య తదితరులకు జర్నలిస్టులు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ జర్నలిస్టులు తాల్లపెల్లి రమేష్,పెద్దబోయిన రాజేష్, దొమ్మటి భానుచందర్,జోగుల సంపత్,సురేష్, శ్రీనివాస్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# కోనాయిచలం ప్రభుత్వ భూమిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు అభినందనీయం

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు





నమస్తే హైదరాబాద్ : సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాల ద్వారా సాధించిన కోనాయిచలం ప్రభుత్వ భూముల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించనుండడం అభినందనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు.నాడు సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాల ద్వారా సాధించిన కోనాయిచలం ప్రభుత్వ భూమిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం అభినందనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు.జనగామ జిల్లా జఫర్గడ్ మండలం తిమ్మంపేట జఫర్గడ్ ప్రధాన రహదారి పక్కన గల కోనాయిచలం గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 161 లో 26 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని నాటి అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అక్రమంగా కోనాయిచలం భూములను కాజేశారు.కోనాయిచలం గ్రామ శివారులో 161 సర్వే నెంబర్ లో అక్రమ పట్టాలను వెంటనే రద్దుచేసి ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలను నడిపింది.ఆ భూమిని కాపాడుకునేందుకు పేదలచే గుడిసెలు వేయించింది. వివిధ పత్రికలలో పెద్ద ఎత్తున కథనాలు కూడా వచ్చాయి.సిపిఎం ప్రజా ఉద్యమాల ఒత్తిడి ఫలితంగా నాటి జిల్లా కలెక్టర్ దేవసేన విచారణ జరిపించింది.ప్రభుత్వ భూమి అని నిర్ధారించి రెవెన్యూ అధికారులతో హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.నాడు సిపిఎం ప్రజల ఉద్యమాల ఫలితంగా కోట్లరూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి దక్కిందన్నారు.నేడు ఆ ప్రభుత్వ భూమిలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ,బడుగు బలహీన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యనందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయనుండడం హర్షనీయమని రాపర్తి రాజు అన్నారు.ఇటీవల జనగామ జిల్లా పర్యటనలో భాగంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వచ్చిన సందర్భంగా కొనయిచలం ప్రభుత్వ భూములను కూడా సందర్శించడం జరిగిందని పార్టీ నాయకత్వాన్ని అభినందించినట్లు తెలిపారు. జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు సిపిఎం ఉద్యమాలు నిర్వహిస్తుందని సిపిఎం ఉద్యమాల ఫలితంగానే ప్రభుత్వ భూములు కాపాడబడుతున్నట్లు చెప్పడానికి నిదర్శనం అని రాపర్తి రాజు అన్నారు.

# బిఆర్ఎస్ బహిరంగ సభ స్థలిని పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు





నమస్తే హైదరాబాద్ : :వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ స్థలి ఏర్పాట్లను మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు,ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ లు పరిశీలించారు.ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం వరంగల్‌లో మాజీ మంత్రులు హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి,చల్లా ధర్మా రెడ్డి,దాస్యం వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్,ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు ఉనికిచెర్ల,బట్టుపల్లి ప్రాంతాల్లోని సభా వేదిక స్థలాలను శుక్రవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సభ ఏర్పాట్లపై పార్టీ నేతలతో చర్చించి బహిరంగ సభకు అవసరమైన మార్పులు,సూచనలను చేశారు.భారీ సంఖ్యలో ప్రజలు హాజరవనున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు,పార్టీ శ్రేణులకు హరీష్ రావు సూచించారు.

# జయకేతనం సభలో పవన్ కళ్యాణ్ ఏం చెప్పబోతున్నారు?

వెన్నుచూపకుండా ప్రజాక్షేత్రంలో కలబడతాం%ౕ%! కెరటంలా నిలబడతాం%ౕ%! అప్పుడే ఆవిర్భావ వేడుకలు జరుపుకుంటామని చెప్పిన జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్%ౕ% అన్నట్లుగానే సక్సెస్ రీసౌండ్ చేస్తే ఎలా ఉంటుందో తెలిసేలా ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నారు. పుష్కర కాలాన్ని పురస్కరించుకుని%ౕ% చిత్రాడ వేదికపై మోత మోగించేందుకు సిద్ధమయ్యారు. జనసేన ది రైజ్ అండ్ రూల్%ౕ% కళ్లకు కట్టేలా అంతకుమించి ఏర్పాట్లు చేశారు. మరి పవన్ కళ్యాణ్ ఏం మాట్లాడబోతున్నారు%ౕ%? సభ పేరే జయకేతనం అని పెట్టిన ఆయన%ౕ% ఇటు పార్టీ కార్యకర్తలకు అటు రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారు%ౕ%? ఆవిర్భావ దినోత్సవం రోజు ఏమైనా అదిరిపోయే న్యూస్ చెప్పబోతున్నారా%ౕ%? ఇప్పుడివే క్వొశ్చన్స్ ఉత్కంఠ రేపుతున్నాయి.ఎన్నో మరపురాని జ్ఞాపకాలు ఇచ్చిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నిండు మనసుతో థాంక్యూ చెప్పుకుందాం అనే నినాదంతో జరుగుతున్న ఈ సభలో పవన్ దాదాపు రెండు గంటలపాటు ప్రసంగించే అవకాశముంది. ముఖ్యంగా పార్టీ కోసం ఇన్నాళ్లు కష్టపడ్డవాళ్లను గుర్తించాలని భావిస్తున్న పవన్ కీలక ప్రకటన చేసే ఛాన్స్ ఉంది. భవిష్యత్ కార్యాచరణతో పాటు కూటమి ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు పవన్ వివరించనున్నట్లు తెలుస్తోంది. అలాగే 12ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తల కోసం కూడా పవన్ కీలక ప్రకటన చేసే అవకాశం ఉందంటున్నారు పార్టీ శ్రేణులు. మొత్తంగా పవన్ ఏం మాట్లాడతారని రాష్ట్ర మొత్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# నేటి నుండి ఒంటిపూట బడులు

## అంగన్వాడీ కేంద్రాలకు నేటి నుండే ఒంటిపూట బడులు

**నమస్తే హైదరాబాద్ :** :ఎండల తీవ్రత నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సర్కార్ బడులను ఒంటిపూట నడపాలని విద్యశాఖ నిర్ణయం తీసుకుంది.విద్యా సంవత్సరం ముగిసే వరకు ఒక్క పూట బడులు కొనసాగనున్నట్లు విద్యా శాఖ తెలిపింది.ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు స్కూల్స్ పని చేయనున్నాయి.ఇక,10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు క్లాసులు జరగనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.అయితే, తెలంగాణ రాష్ట్రంలో క్రమంగా ఎండలు మండిపోతున్నాయి.రాబోయే రోజుల్లో ఎండల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ఈ పరిస్థితులను దృష్టి లో పెట్టుకుని విద్యాశాఖ ఒంటి పూట బడులు నిర్వహించడానికి అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.2025 మార్చి 15వ తేదీ నుంచి ఈ ఒక్క పూట బడులు కొనసాగనున్నట్లు తెలిపారు.ఉదయం 12:30 మధ్యాహ్న భోజనం నిర్వహించనున్నారు. ఇక, లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23వ తేదీ వరకూ ఒంటి పూట బడులు కొనసాగనున్నాయి.నేటి నుంచి అంగన్వాడీ కేంద్రాలకు ఒంటిపూట ఎండల తీవ్రత దృష్ట్యా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 8 గంటల నుంచి 12:30 వరకు అంగన్వాడి కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు.



## రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా హెూలీ సంబరాలు





**నమస్తే హైదరాబాద్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.హెూలీ పండుగను పురస్కరించుకొని,రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ అధికారులు,సిబ్బంది కలిసి ముందుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కి రంగులు పూయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ అధికారులు,సిబ్బందికి రంగులు పూసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగ వేళ అధికారులు సిబ్బంది పరస్పరం రంగులు పూసుకోవడంతో పాటు,బ్యాండ్ వాయిద్యాలతో పోలీస్ కమిషనర్,అధికారులు,సిబ్బంది,అందరు ఆనందంతో నృత్యాలు చేశారు.అనంతరం,ఈ సంబరాల్లో పాల్గొన్న చిన్న పిల్లలకు పోలీస్ కమిషనర్ మిఠాయిలను అందజేసారు.ఈ హెూలీ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కుటుంబంలో సంతోషాలు,వెల్లువిరియాలని,ఈహెూలీ పండుగ మీ జీవితాలను రంగులమయం చేయాలని తెలిపారు. ఈ వేడుకల్లో మంచిర్యాల డిసిప్ ఎ.బాస్కర్ ఐపిఎస్.అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు,గోద్వారిఖని ఎసిపి ఎం.రమేష్ , ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు,టాస్క్ ఫోర్సు ఎసిపి మల్లారెడ్డి,ఇన్స్పెక్టర్లు,ఆర్.ఐలు,సిసి హరీష్,ఎస్.ఐ,ఆర్ఎస్ఐ లు,ఇతర పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో మహిళలు రాణిస్తేనే సాధికారత సాధ్యం

## సీ.ఎస్.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి

## అంజనీ కుమారికి ప్రతిష్టాత్మక సరోజినీ నాయుడు అవార్డు









**నమస్తే హైదరాబాద్ :** **:మహిళలు అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో రాణిస్తేనే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని సీ.ఎస్.సి కోర్టు** సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి అన్నారు.ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లి ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కళా భారతి సిటీ కల్చర్ సెంటర్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజికవేత్త,సిటీ స్మాల్ కాజెస్ కోర్ట్ హైదరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి హాజరై మాట్లాడారు.మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా తనను సరోజినీ నాయుడు అవార్డుకు ఎంపిక చేసిన ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక సంస్థ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంతో ఆనందంతో మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నాం కానీ మనం అనుకున్నంతగా మహిళలు అభివృద్ధిలో ఇంకా ఇంకా వెనకబడిపోతున్నారని దానికి కారణం మహిళలే అని చెప్పారు.అటు ప్రభుత్వ రంగ సంస్థలు,ప్రైవేట్ రంగ సంస్థలు అనేక రకాలైన వెసులుబాటును కల్పిస్తున్నాయని అయినా మన సంకల్పబలంలో దృఢంగా లేమని, సమస్యలపై అవగాహన లేకపోవడం కుటుంబ వ్యవస్థలపై గౌరవం లేకపోవడం,సమాజంలో మన పాత్ర ఎలా ఉండాలనే దానిలో వెనకబడిపోవడం ఈ మూడు కారణాలు మహిళాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ప్రస్తుతం కాలంలో ఉమ్మడి కుటుంబాలు లేవు,అలాగే పెద్ద,చిన్న అనే గౌరవ మర్యాదలు లేవు,ఉన్నతమైన స్థితికి మనం వెళ్ళాలంటే దానికి కావలసిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని మనం కల్పించుకోలేకపోతున్నాం, ఒకపక్క కుటుంబ పెద్దలు డబ్బు సంపాదనలో తలమునకలై ఉండడం,అలాగే పిల్లలతో గడపవలసిన సమయంలో అభిరుచులు అనుకూలంగా కొనసాగటం,పిల్లలు పాకెట్ మనీ,ఒక సెల్ ఫోను చాలు మన జీవితాన్ని మార్చేస్తానికి అనేదానిలో భారతదేశ కుటుంబాలు కొనసాగుతున్నాయని అన్నారు.అందుకే మన భారతదేశంలో డ్రగ్స్ మాఫియా,లైంగిక వేధింపులు, అవగాహన లేని వివాహ వ్యవస్థలు ఇలా భారతదేశ స్త్రీలు అనేక రకాల సమస్యల్లో చిక్కుకుంటున్నారు. అయినా ప్రస్తుత పరిస్థితుల్లో అటు చదువులోనూ ఇటు ఉద్యోగ విషయాలలో సామాజిక పరిపూర్ణత కలిగిన స్త్రీలుగా అన్ని రంగాలలో ముందంజలో కొనసాగుతున్నారని,ప్రతి ఒక్క పురుషుని విజయంలో స్త్రీలు ఎలా ముఖ్యపాత్ర పోషిస్తున్నారో ప్రస్తుత పరిస్థితుల్లో స్త్రీలు అందిపుచ్చుకుంటున్న విజయావకాశాలలో పురుషులు కూడా ఒక తండ్రిగా,ఒక కొడుకుగా,ఒక భర్తగా,ఒక గురువుగా, ఒక మంచి స్నేహితుడుగా స్త్రీకి బలాన్ని చేకూర్చే విషయంలో మగ మహారాజుల పాత్ర చాలా చాలా ఉందని అన్నారు.ఒక స్త్రీ ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితికి ఎదుగుదలలో మగవారి పాత్ర చాలా ప్రాముఖ్యత వహిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు.అయినా భారత దేశంలో మహిళలు అనేక రకాల సమస్యలతో వెనకబడి ఉంటున్నారు,అనేక రకాల సమస్యలలో పురుష జాతి దురహంకారానికి గురవుతున్నారు. మహిళలకు శత్రువులు మహిళలలేనని కనుక ప్రతి ఒక్క తల్లిదండ్రులు మీ పిల్లలతో మీరు ఎక్కువ టైం గడపటానికి ప్రయత్నం చేయండి,ఒక తల్లిదండ్రులు లాగా కాకుండా ఒక మంచి మిత్రులుగా వాళ్లతో బంధాన్ని ముడి వేయండి,దీని మూలంగా సమాజంలో జరుగుతున్న స్త్రీలపై అనేక సమస్యలను కొంత మేరకు నివారించుకోగలమని సూచించారు.ఒకరిపై ఒకరికి గౌరవం,మనకున్న సమస్యలను చాలా ఈజీగా పరిష్కరించుకోగలమని,ఫ్రెండ్లీ లైఫ్ మూలంగా సమాజంలో ఉన్నతమైన కుటుంబ వ్యవస్థను ఏర్పాటు చేసుకోగలమని తెలిపారు.అదేవిదంగా సరోజినీ నాయుడు అవార్డు తనకు దక్కడం సమాజం పట్ల తన బాధ్యతలు ఇంకా మెరుగుపరుచుకోవడానికి తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్ట్ పసునూరి శ్రీనివాస్,హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ,మౌనశ్రీ మల్లిక్,సాహిత్య వేత్త విశ్వేశ్వర రావు,ప్రముఖ గైకాలజిస్ట్ డాక్టర్ సుజాత,ప్రముఖ నేపథ్య గాయని భువన,జూనియర్ బాలు,నాగ శివరాం,ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక ఆర్గనైజర్ సెక్రెటరీ కొండ రవీంద్ర,మాజీ సర్పంచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.అవార్డు గ్రహీతలుగా ప్రముఖ ఎస్.ఆర్.డి.జె స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాణి,ప్రముఖ గాయని బోన రాధ, జూనియర్ బాలు నాగ శివరాం,డాక్టర్ సుజాత, ప్రముఖ గాయని వెంకటలక్ష్మి,ప్రముఖ సామాజికవేత్త సాహిత్య ప్రియులు శారద,హిందీ పండిట్ నెల్లూరు,సామాజికవేత్త లలిత,నారీశక్తి, నారీమణి,జర్నలిస్ట్ రంగంలో క్రాంతిజ్యోతి ఎడిటర్ ఐత ప్రవీణ్ కుమార్ తదితరులు అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ ముఖ్య అతిథిగా,సినీ ఆర్టిస్ట్ పసునూరి శ్రీనివాస్ రావు,వ్యవస్థాప అధ్యక్షులు సుధా కృష్ణంరాజు విజయవంతంగా వేడుకలను నిర్వహించారు.

# హైదరాబాద్ పబ్లిక్ కు అలర్ట్.. మార్చి 18 వరకూ జర జాగ్రత్త..!



**నమస్తే హైదరాబాద్ :** :భాగ్యనగరంపై భానుడి ప్రతాపం మొదలైంది. మార్చి 18 వరకూ హైదరాబాద్ నగరానికి ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.హైదరాబాద్?లో రానున్న నాలుగు రోజులు ఎండ మంట మండించడం ఖాయమని,ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ పైనే నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.కూకట్?పల్లి,ఖైరతాబాద్,చార్మినార్,ఎల్బీ నగర్, సికింద్రాబాద్,శేరిలింగంపల్లి ప్రాంతాలతో పాటు అన్ని సిటీ జోన్లలో ఎండలు మంట పుట్టిస్తాయని ఐఎండీ అలర్ట్ చెప్పకనే చెప్పింది.మార్చి మధ్యలోనే ఎండ సెగ పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే విషయం. నిరుడు ఇదే టైమ్?తో పోలిస్తే ప్రస్తుతం ఉష్ణోగ్రతలు ఒకట్రెండు డిగ్రీల మేర ఎక్కువే రికార్డవుతున్నాయి.గతేడాది ఒకట్రెండు జిల్లాల్లోనే 40 డిగ్రీల మేర టెంపరేచర్లు నమోదైతే ఇప్పుడు 18 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.3 జిల్లాలు మినహా రాష్ట్రమంతటా 39 డిగ్రీలకుపైగానే నమోదవుతున్నాయి.18 జిల్లాల్లో 41 డిగ్రీలకు టెంపరేచర్లు చేరువయ్యే అవకాశం ఉన్నట్టు తెలంగాణ డెవలప్?మెంట్అండ్ ప్లానింగ్ సొసైటీ (టీజీడీపీఎస్) అంచనా వేసింది. నల్గొండ,సూర్యాపేట, ఖమ్మం,మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం,యాదాద్రి,జనగామ,వరంగల్, ములుగు,హనుమకొండ,జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్,పెద్దపల్లి,మంచిర్యాల,జగిత్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్,ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదయ్యే చాన్స్ ఉన్నట్టు అంచనా వేసింది.కాగా,ఆగ్నేయ గాలుల ప్రభావంతో రాష్ట్రంలో ఎండలు పెరుగుతున్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది.3 రోజులు 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రత ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

# తేజస్విని రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే నాయిని

## గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించిన తేజస్విని రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ పశ్చిమ నియోజవర్గ పరిధిలోని 57 వ డివిజన్ పరిధిలో గాంధీనగర్ కాలనీకి చెందిన జిన్నా విజయ్ పాల్ రెడ్డి హేమలత దంపతుల కుమార్తె తేజస్విని రెడ్డి ఇటీవలే విడుదలైన గ్రూప్ -1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించగా విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం వారి ఇంటికి తేజస్వినిని ఆహ్వానించి ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో గ్రూపు-2 మొదటి ప్రయత్నంలోని మండల పంచాయతీ అధికారిగా ఎంపికైన విషయం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు.ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్ లో తేజస్వినికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు. కూతురు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలకు అవకాశం ఇచ్చేలా పాటుపడిన తేజస్విని తల్లిదండ్రులను అభినందించారు. ఎమ్మెల్యే తోపాటుగా స్థానిక నాయకులు హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్,నాయిని లక్ష్మా రెడ్డి,డివిజన్ వాసులు శ్రీనివాస్ రావు,రఘోత్తం రావు,యాదగిరి గౌడ్,విఠల్ రెడ్డి,చేరాలు,సతీష్,బాషా,అనిల్ తదితరులు ఉన్నారు.

# ఫామ్ హౌస్ కేసు విచారణకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి



**నమస్తే హైదరాబాద్ :** :ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు,క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు,క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ. 30 లక్షల నగదు,55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు,కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో శుక్రవారం పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.

# అవార్డులు సమాజం పట్ల బాధ్యతను మరింతగా పెంచుతాయి

## నారీ శిరోమణి అవార్డు అందుకున్న పీవీపీ అంజనీ కుమారి

## శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ మహిళా దినోత్సవ వేడుకలు

**నమస్తే హైదరాబాద్ :** అవార్డులు సమాజం పట్ల బాధ్యతను మరింతగా పెంచుతాయని సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ సీనియర్ సూపరింటెండెంట్ పీవీపీ అంజనీ కుమారి అన్నారు. శిఖరం ఆర్ట్స్ థియేటర్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాజ గానసభ ప్రధాన వేదికలో నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవలో,అలాగే సాహిత్య, కళా రంగాలలో ప్రముఖ పాత్ర పోషించిన మహిళలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా విశిష్ట నారీ శిరోమణి అవార్డు గ్రహీత అంజనీ కుమారి మాట్లాడుతూ ఈ అవార్డు తనకు ఎంతో ఉత్సాహాన్ని,సమాజం పట్ల తన బాధ్యతను మెరుగుపరుచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే శిఖరం ఆర్ట్స్ థియేటర్ అధ్యక్షులు కృష్ణ శిఖరం లాగానే ఈ కార్యక్రమాల్లో తన సంస్థ శిఖరం ఆర్ట్స్ థియేటర్ ని ముందంజలో ఉంచుతారని కృష్ణ లాంటి వ్యక్తులు నేటి సమాజానికి చాలా అవసరమని, ఆరోగ్యకరమైన కుటుంబం నేటి సమాజంలో చాలా తక్కువ,ఒక మంచి కుటుంబానికి యజమానిగా ఒక మంచి భార్యకి భర్తగా తమ బిడ్డలకి స్నేహితుడిగా మనం ఉదాహరణగా కృష్ణ గురించి చెప్పుకోవచ్చు అన్నారు. నేటి సమాజానికి కృష్ణ లాంటి కుటుంబ వ్యవస్థ చాలా అవసరమని,కృష్ణ శిఖరం ఆర్ట్స్ థియేటర్ నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరగటం అలాగే సమాజంలో తమవంతుగా కృషి చేస్తున్న మహిళలను గుర్తించి వారికి అవార్డ్స్ ఇస్తూ ఉన్నతమైన స్థితికి వాళ్లు వెళ్లడానికి ఆయన ఈ రకంగా ఒక దిశని నిర్దేశించడం జరిగిందన్నారు. అలాగే ప్రముఖ గాయని గాయకులు రమణారెడ్డి, ప్రముఖ గాయని రేణుక రమేష్ సారధ్యంలో గాయనీ గాయకులు తమ స్వరాలతో మహిళా వేడుకలు ఉద్దేశించి తమ గానంతో సభను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సముద్రాల వేణుగోపాలచారి, సభాధ్యక్షులుగా లంక







లక్ష్మీనారాయణ,ప్రారంభ ఉపన్యాసకులుగా చక్రవర్తి,మాలిని,కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్,వేముల రాధిక సురేందర్ రెడ్డి డిప్యూటీ డైరెక్టర్ హ్యాండ్లూమ్,అంజనీకుమారి సి.ఎస్.సి కోర్టు సీనియర్ సూపరింటెండెంట్,అవార్డు గ్రహీతలు రాధారాణి,సాహిత్య వేత్త,ప్రిన్సిపాల్ శారద,నెల్లూరు హిందీ పండిట్ ఇందిరా మల్లెమాల, స్కూల్ అసిస్టెంట్ స్వాతి,భాగవతులు నాట్య చారిని,సుధా కృష్ణంరాజు ప్రగతి మహిళ సామాజిక సాహిత్య సాంస్కృతిక వ్యవస్థాపక అధ్యక్షులు,ఎస్ ఇంద్ర,మహిళా శిరోమణి అవార్డు అందజేశారు. కార్యక్రమం కూచిపూడి భరత నాట్య నృత్యాలతో ఎంతో వైభవంగా నిర్వహించారు.

# హోలీ....స్టైల్ కా బాప్



## హోలీ వేడుకల్లో అదరగొట్టిన నిర్మల రెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** :హోలీ పండుగ సందర్భంగా రంగుల హరివిల్లు అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రశాంత వాతావరణంలో హోలీ సంబరాలు జరుపుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ హైదరాబాద్ లో జరిగిన హోలీ వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి ఇలా ఫోటోలకు ఫోజులు ఇస్తూ కార్యకర్తలను ఉత్తేజపరిచి అందరిని అలరించింది.

# ఆయనను తలుచుకోనిది ఏ పని మొదలు పెట్టని చంద్రబాబు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఎక్కడికి వెళ్లినా వెంకటేశ్వర స్వామి ఫొటోలు, ప్రసాదాన్ని వెంట తీసుకెళ్తుంటారు. పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లినా.. ఢిల్లీ పెద్దలతో సమావేశాలైనా తోడుగా శ్రీవారి ప్రతిమలు, ప్రసాదాలు ఉండాల్సిందే..! ఎందుకంటే.. శ్రీవారి ఆశీస్సులతో ఏ పని తలపెట్టినా సక్సెస్ అవుతుందని సీఎం చంద్రబాబు బలంగా నమ్ముతుంటారు. అందుకే.. ఏదైనా పనులు ప్రారంభించే ముందు శ్రీవారిని దర్శించుకోవడమో.. ప్రత్యేక కార్యక్రమాలతో ఆయనను తలచుకోవడమో చేస్తుంటారు. ఇప్పుడు ఈ సెంటిమెంట్ మరోసారి రిపీట్ అవుతోంది.రెండవసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీ రాజధాని అమరావతిపై చంద్రబాబు మళ్లీ స్పెషల్ ఫోకస్ పెట్టారు. అధికారంలోకి రాగానే అమరావతి రూపు రేఖలు మార్చేందుకు శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగా.. అమరావతిలోని ముళ్ల కంపలు, చెట్లు, చెదారాన్ని తొలగించే పనులకు ఆదేశాలు ఇచ్చారు. ఆయా పనులు పూర్తవడంతో.. అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటోంది. అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. నవ్యాంధ్ర ఏర్పాటు తర్వాత ఫస్ట్ టర్మ్ సీఎం అయిన సమయంలో రాజధాని ఏర్పాటుకు శ్రమించిన చంద్రబాబు.. ఇప్పుడు మరోసారి పునరుజ్జీవం చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. అమరావతిలో పనుల పునఃప్రారంభానికి సిద్ధమవుతున్నారు. అయితే.. ఆయా కార్యక్రమాలకు ముందే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సెంటిమెంట్‌ను ఫాలో అవుతున్నారు సీఎం చంద్రబాబు. అమరావతిలో శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించబోతున్నారు. రేపు టీటీడీ ఆధ్వర్యంలో రాజధాని వేదికగా శ్రీనివాస కల్యాణం జరగబోతోంది. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం పెద్దయెత్తున ఏర్పాట్లు చేస్తోంది. రాజధానిలోని ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రిక అందించడంతోపాటు.. అమరావతి రైతులందరూ శ్రీవారి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని టీటీడీ ఆధ్వర్యంలో ఆహ్వానించారు. శ్రీనివాసుని కల్యాణం తర్వాత ఏప్రిల్‌లో అమరావతి పనుల పునః ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి.

# ఊరూరా రంగులాట..

## ఉమ్మడి జిల్లావ్యాప్తంగా హెూలీ సంబురం

## వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్లు,సీపీ,ఎస్పీ, ప్రజాప్రతినిధులు

## కేరింతలు కొడుతూ రంగులు పులుముకున్న యువత

## వీధుల్లో సందడి చేసిన చిన్నారులు









**నమస్తే హైదరాబాద్ :** ఊరూ.. వాడా రంగుల పండుగను అంబరాన్నంటేలా చేసుకున్నారు.వయసు తారతమ్యాన్ని మరిచి.. స్థాయిలను విస్మరించి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సప్తవర్ణ రంగులను చేతులకు పులుముకొని ఆనంద డోలికల్లో మునిగి తేలారు. కేరింతలు కొడుతూ.. ఈలలు వేస్తూ.. నీళ్లు చల్లుకుంటూ.. డీజే మోతల నడుమ నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.గురువారం అర్ధరాత్రి కామ దహనాన్ని నిర్వహించి శుక్రవారం తెల్లవారుజాము నుంచే చిన్నారులు,యువతీ యువకులు రంగులతో స్నేహితులు, బంధువుల ఇళ్లకు తిరుగుతూ.. రంగులు పూసుకుంటూ అవధులు లేని సంతోషంతో సంబురంగా వేడుకలు జరుపుకున్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

**నమస్తే హైదరాబాద్ :** పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికి చెందిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగాల ప్రేమ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు శుక్రవారం బాధితుడి నివాసానికి చేరుకొని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అనంతరం అదే గ్రామానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూర సారంగపాణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.






# హెూలీ వేళ ప్రత్యేకత చాటుకున్న పతంజలి

దేశ వ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాంటున్నాయి. చిన్నా, పెద్దా.. అంతా హెూలీ సంబురాల్లో మునిగితేలుతున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ చేసుకుంటున్నారు. ఇక హెూలీకా దహనం తర్వాత, హెూలీ పండగ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరుగుతున్నాయి. ఢమరుకాలు మోగిస్తూ సందడి చేస్తున్నారు. పెద్ద సంఖ్యలో జనం రోడ్లపైకి రావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో, ఆటలతో ఎంజాయ్ చేస్తున్నారు. అయితే పతంజలి విశ్వవిద్యాలయంలో యోగ గురు రామ్‌దేవ్ ఆధ్వర్యంలో విభిన్నంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు.హరిద్వార్‌లోని పతంజలి విశ్వవిద్యాలయంలో స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ మక్షంలో ప్రత్యేక 'హెూలీ ఉత్సవ యజ్ఞం పూల హెూలీ' నిర్వహించారు. ఈ సందర్భంగా, దేశవాసులందరికీ వసంత నవస్సాయేష్ఠి శుభాకాంక్షలు తెలిపారు రామ్‌దేవ్ బాబా. హెూలీ కేవలం రంగులు, ఆనందాల పండుగ మాత్రమే కాదని, ఇది సామాజిక సామరస్యం, ప్రేమ, సోదరభావం, చెడుపై మంచి విజయానికి చిహ్నం అని రామ్‌దేవ్ అన్నారు. హెూలీ రోజున స్వీయ నింద, స్వీయ-మతిమరుపు, స్వీయ-హిప్నాసిస్ మొదలైన వాటిని అనుభవించడానికి అనుమతించమని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ఎల్లప్పుడూ ధర్మంపై నిలబడి, సత్య మార్గంలో, శాశ్వత మార్గంలో, వేద మార్గంలో, ఋషుల మార్గంలో, స్వచ్ఛత మార్గంలో ముందుకు సాగాలన్నారు.మన సనాతన సంస్కృతికి సంబంధించిన ప్రతి పండుగను యోగా, యజ్ఞాలతో జరుపుకుంటామన్న రామ్‌దేవ్ బాబా.. యోగా, యజ్ఞాలు మన శాశ్వత సంస్కృతి జీవ ఆత్మ అంశాలని గుర్తు చేశారు. గంజాయి, మద్యం మత్తు కారణంగా ఈ సామరస్యం చెడిపోకుండా చూడాలని రామ్‌దేవ్ బాబా దేశప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ, హెూలీ అంటే అహంకారాన్ని త్యజించే పండుగ అని అన్నారు. ఇది మనలోని దుష్ట భావోద్వేగాలను, హిరణ్యకశ్యపుని హెూలిక రూపంలో దహనం చేసే పండుగ అన్నారు. హెూలీ రోజున విభేదాలన్నింటినీ మరచిపోయి, సోదరభావం రంగులో రంగులు వేసుకోవడం ద్వారా ఈ పవిత్ర పండుగను అర్థవంతంగా చేసుకోవచ్చన్నారు. దేశ ప్రజలు హెూలీ పండుగను పూర్తి స్వచ్ఛతతో జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హెూలీ రోజున ఆవు పేడ, మట్టి, రసాయన రంగులు వాడకండి. పువ్వులు, మూలికా గులాల్‌తో మాత్రమే హెూలీ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రసాయనాలు కలిగిన రంగుల వల్ల కళ్ళు, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని బాలకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, పతంజలి విశ్వవిద్యాలయంలోని అన్ని అధికారులు, ఉద్యోగులు, యూనిట్ అధిపతులు, విభాగాధిపతులు, పతంజలి సంస్థకు అనుబంధంగా ఉన్న అన్ని యూనిట్ల ఉద్యోగులు, విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉద్యోగులు, సన్యాసి సోదరులు, సాధ్వి సోదరీమణులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన రష్యా అధ్యక్షులు పుతిన్.. ఎందుకంటే?



గత మూడు సంవత్సరాలకు పైగా ఉక్రెయిన్-రష్యా యుద్ధం కొనసాగుతోంది. అమెరికా అధ్యక్షులుగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఈ వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. త్వరలో కాల్పుల విరమణకు అంగీకరించనున్నట్లు కనిపిస్తోంది. అయితే ఈ కాల్పుల విరమణ చర్చలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా ముఖ్యమైన పాత్ర పోషించారు. కీవ్ కాల్పుల విరమణ ప్రతిపాదనపై తొలిసారిగా బహిరంగ ప్రకటన చేసింది. ఉక్రెయిన్-రష్యా వివాదాన్ని పరిష్కరించడానికి చేసిన కృషికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వా వంటి ప్రపంచ నాయకులకు రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ కృతజ్ఞతలు తెలిపారు.గురువారం(మార్చి 13) బెలారసియన్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకోతో జరిగిన సంయుక్త సమావేశంలో వ్లాదిమిర్ పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రుత్వాలను అంతం చేసే ప్రతిపాదనలతో రష్యా అంగీకరిస్తుందని, అయితే ఈ విరమణ దీర్ఘకాలిక శాంతికి దారితీస్తుందని, సంక్షోభానికి మూల కారణాల తొలగిస్తుందనే ఆశతో ముందుకు సాగుతుందని" పుతిన్ అన్నారు. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు సంసిద్ధత గురించి మీ అభిప్రాయాన్ని అడిగినప్పుడు, పుతిన్ స్పందించారు. "ఉక్రెయిన్ కాల్పుల విరమణకు సంసిద్ధత విషయానికొస్తే, ఉక్రెయిన్ ఒప్పందంపై ఇంత శ్రద్ధ చూపినందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మనందరికీ మన దేశీయ వ్యవహారాలను చూసుకోవడానికి తగినంత సమయం ఉంది, కానీ అనేక దేశాల నాయకులు ఈ సమస్యను పరిష్కరిస్తున్నారు. చైనా అధ్యక్షుడు, భారత ప్రధానమంత్రి మోదీ, బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సహా అనేక మంది తమ సమయాన్ని దీనికి కేటాయిస్తున్నారు. ఈ ప్రయత్నం ఒక గొప్ప లక్ష్యాన్ని సాధించడమే.. వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాము." అని పుతిన్ పేర్కొన్నారు. సౌదీ అరేబియాలో జరిగిన కాల్పుల విరమణ చర్చలపై పుతిన్ స్పందించారు. ఉక్రెయిన్ కాల్పుల విరమణకు అంగీకరించడానికి సిద్ధంగా ఉండటం అమెరికా ఒత్తిడి వల్లే జరిగిందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధ ఒప్పందం ట్రంప్ ఎన్నికల వాగ్దానాలలో ఒకటి.

# సినిమా



## అందరూ నా కెరీర్ అయిపోయింది అన్నారు.. ఎమోషనలైన విజయ్ సేతుపతి

లుక్స్ ముఖ్యం కాదు నటనే ముఖ్యం అని నిరూపించాడు స్టార్ హీరో విజయ్ సేతుపతి. ప్రతిభ ఉంటే ప్రేక్షకులే నెత్తిమీద పెట్టుకుంటారు అనడానికి ఉదాహరణ విజయ్ సేతుపతి. ఎంతో మంది అభిమాన నటుడు విజయ్ సేతుపతి. విజయ్ సేతుపతి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తమిళ్‌తోపాటు తెలుగు, హిందీలోనూ అభిమానులను సొంతం చేసుకున్నాడు విజయ్. సినిమా రంగంలోకి రాకముందు విజయ్ చాలా కష్టమైన జీవితం గడిపాడు. ఇప్పుడు స్టార్ గా ఎదిగిన తర్వాత కూడా ఆయన సాదాసీదా జీవితాన్ని గడుపుతున్నారు. మిగతా సెలబ్రెటీలలా హంగు ఆర్భాటాలు లేకుండా చాలా సింపుల్ గా ఉంటాడు మక్కల్ సెల్వన్. విజయ్ సేతుపతి తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు.సహజమైన నటనతో మక్కల్ సెల్వన్ గా పేరు తెచ్చుకున్నాడు. విజయ్ సేతుపతి దుబాయ్‌లో అకౌంటెంట్ గా చేశారు. తర్వాత ఇండియాకు వచ్చి ఓ థియేటర్ కంపెనీలో అకౌంటెంట్‌గా చేరారు. ఆతర్వాత సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ సినిమాల్లో అవకాశాలు అందుకున్నాడు. ఆతర్వాత హీరోగా మారి ప్రేక్షకులను సక్సెస్ అయ్యారు. ఆతర్వాత ఇప్పుడు విలన్ గా మెప్పిస్తున్నాడు. ఓ వైపు హీరోగా సినిమాలు చేస్తూనే మరోవైపు విలన్ గా చేస్తూ రాణిస్తున్నాడు. ఇదిలా ఉంటే తాజాగా విజయ్ సేతుపతి చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి.తాజాగా విజయ్ సేతుపతి నటించిన మహారాజా సినిమాకు గాను ఉత్తమ నటుడిగా బిహైండ్‌వుడ్స్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు స్వీకరించిన తర్వాత విజయ్ మాట్లాడుతూ.. మహారాజ సినిమా కంటే ముందు తన కెరీర్ లో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను అన్నారు. మహారాజ సినిమా తన కెరీర్ లో ఎంతో మార్పు తీసుకువచ్చిందని అన్నారు విజయ్. మహారాజ కంటే ముందు అందరూ తన కెరీర్ అయిపోయిందన్నారని చెప్పారు విజయ్. ఇక మహారాజ సినిమా తనకు ఎంతో ప్రత్యేకమైన సినిమా అని.. ఈ సినిమా విజయాన్ని నేను ఎప్పటికీ మర్చిపోను. మహారాజ సినిమా కంటే ముందు దాదాపు మూడేళ్లు నా సినిమాలు మంచి ఆడలేదు. అందరూ నా కెరీర్ అయిపోయిందని మాట్లాడుకున్నారు. కానీ ఈ సినిమా వచ్చిన తర్వాత.. విజయ్ సేతుపతి అనగానే మహారాజ సినిమాలో నటించాడు కదా అని అంటున్నారు. అంతలా నా కెరీర్ ను మార్చింది ఈ సినిమా అంటూ ఎమోషనల్ అయ్యారు విజయ్.



## మస్క్ మిలన్‌తో మస్త్ బెనిఫిట్స్.. రోజూ తింటే ఆ సమస్యలు వేధించవు



%ఎండాకాలం వేడి సెగలు శరీరంలోని నీటిని మొత్తం ఆవిరి చేసేస్తోంది. తొలినాళ్లలోనే ఎండ వేడి ఇప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంది. మండే ఎండల్లో బయటకు వెళ్లడం కూడా కష్టంగా మారింది. కానీ పని కారణంగా తరచుగా ఇంటి నుండి బయటకు వెళ్లాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు మీ ఆహారపు అలవాట్లను మార్చుకోవడం ద్వారా మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఈ సీజన్‌లో అనేక పండ్లు మరియు కూరగాయలు అందుబాటులో ఉన్నాయి, ఇవి వేసవిలో మిమ్మల్ని ఆరోగ్యంగా మరియు హైడ్రేటెడ్‌గా ఉంచడంలో సహాయపడతాయి. ఈ రోజుల్లో మార్కెట్లో ప్రతిచోటా కనిపించే పండ్లలో కర్బూజా ఒకటి. దీన్ని తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలున్నాయో తెలుసుకోండి.కర్బూజా లో పొటాషియం ఉంటుంది, ఇది మీ రక్తపోటుకు ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు నీటి శాతం రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.


జీర్ణక్రియను మెరుగుపరుస్తుందినీరు మరియు ఫైబర్ కంటెంట్ మీ జీర్ణవ్యవస్థకు మంచిది. ఇది మలబద్ధకాన్ని నివారించడానికి కూడా మీకు సహాయపడుతుంది . కర్బూజా క్రమం తప్పకుండా తినడం వల్ల ప్రేగు కదలికలను నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు ఇది మీ కడుపును చల్లబరుస్తుంది. తుంది మరియు ఇది మీ కడుపును చల్లబరుస్తుంది.

హైడ్రేషన్‌లో సహాయపడుతుందికర్బూజా లో దాదాపు 90 శాతం నీరు ఉంటుంది, కాబట్టి దీనిని తినడం వల్ల శరీరంలోని నిర్జలీకరణాన్ని నివారించవచ్చు మరియు నీటి లోపాన్ని తొలగించవచ్చు. అటువంటి పరిస్థితిలో, వేసవిలో హైడ్రేటెడ్ గా ఉండటానికి మీరు కర్బూజా తినవచ్చు. దీనితో పాటు, పుచ్చకాయ, మామిడి, కివి మరియు బెర్రీలు కూడా ప్రయోజనకరంగా ఉంటాయి.

చర్మాన్ని ఆరోగ్యంగా చేయండిఆరోగ్యానికి మాత్రమే కాకుండా, కర్బూజా మీ చర్మానికి కూడా మంచిది. ఇందులో ఉండే అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని శుభ్రపరచడంలో సహాయపడతాయి. ఇది మాత్రమే కాదు, ఇందులో కొల్లాజెన్ కూడా పుష్కలంగా ఉంటుంది, అందుకే దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ చర్మానికి మేలు జరుగుతుంది.

పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది మీ ఆహారంలో కర్బూజా ను చేర్చుకోవడం వల్ల మీకు వివిధ రకాల పోషకాలు లభిస్తాయి. ఈ పండులో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, ప్రోటీన్ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి, ఇది వేసవికి గొప్ప పండుగా మారుతుంది

## సూపర్ ఈవీతో ముందుకొచ్చిన సింపుల్ ఎనర్జీ




సింపుల్ ఎనర్జీ భారతదేశంలో తన పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. వన్ ఎస్ అనే పేరుతో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఈ స్కూటర్ ధర రూ.1,39,999గా ఉంది. సింపుల్ వన్ ఎస్ స్కూటర్ గతంలో నిలిపేసిన డాట్ వన్ కంటే రూ.6,217 ఎక్కువగా ఉంది. ఈ కొత్త స్కూటర్ బెంగళూరు, గోవా, పూణే, విజయవాడ, హైదరాబాద్, వైజాగ్, కొచ్చి, మంగళూరులోని 15 సింపుల్ ఎనర్జీ షోరూమ్‌లలో వన్స్ అందుబాటులో ఉంటుంది. సింపుల్ వన్స్ ఆవిష్కరణ సందర్భంగా సింపుల్ ఎనర్జీ వ్యవస్థాపకుడు %ఔ% సీఈఓ సుహాస్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ సింపుల్ ఎనర్జీ తక్కువ ధరలో అధునాతన ఫీచర్స్‌తో సింపుల్ వన్‌ఎస్‌ను ప్రారంభించామని తెలిపారు. ముఖ్యంగా ఈవీ రంగంలో ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్ వెర్షన్స్‌తో స్కూటర్ల లాంచ్ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.సింపుల్ వన్ ఎస్ కూడా సింపుల్ వన్ మాదిరిగానే డిజైన్ ఉంటుంది. ముఖ్యంగా కర్వ్‌డ్ హెడ్‌లైట్, అధునాతన బాడీ ప్యానెల్స్ ఆకట్టుకుంటున్నాయి. స్పోర్టీ డిజైన్ ఆకర్షణీయమైన డైనమిక్ లుక్‌ను ఇస్తుంది. బెంగళూరుకు చెందిన ఈవీ స్టార్టప్ వన్ ఎస్‌ను బ్రాజెన్ బ్లాక్, గ్రేస్ వైట్, అజూర్ బ్లూ, నమ్మా రెడ్ అనే నాలుగు రంగు ఎంపికల్లో లభిస్తుంది. ఫీచర్ల విషయానికి వస్తే సింపుల్ వన్‌ఎస్‌లో ఏడు అంగుళాల టచ్‌స్క్రీన్ డాష్‌బోర్డ్ బ్లూటూత్ కనెక్టివిటీతో పాటు పర్సనలైజ్డ్ థీమ్‌లు, యాప్ ఇంటిగ్రేషన్, టర్న్-బై-టర్న్ నావిగేషన్, ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్‌లు, రైడర్ సౌలభ్యాన్ని పెంచడంతో సహా చాలా ఫీచర్లు ఉన్నాయి. ఈ స్కూటర్‌లో వైఫై ద్వారా ఇంటర్నెట్‌ను అందించే ఎంబెడెడ్ 5-జి సిమ్ కూడా ఉంది. సింపుల్ వన్‌ఎస్‌లో ఫైండ్ మై వెహికల్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్), రీజెనరేటివ్, రాపిడ్ బ్రేకింగ్ సిస్టమ్‌లు, రివర్స్, ఫ్రంట్ మూమెంట్ పార్క్ అసిస్ట్ ఫంక్షన్ ఉన్నాయి. వన్‌ఎస్‌ను డాట్ వన్ కంటే సింపుల్ ఒక ముఖ్యమైన స్టెప్-అప్ అని పేర్కొంది. వన్ ఎస్ స్కూటర్ 3.7 కేడబ్ల్యూహెచ్ ఫిక్స్‌డ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 181 కిమీ రేంజ్‌ను ఇస్తుంది. అవుట్‌గోయింగ్ డాట్ వన్ కంటే 21 కి.మీ ఎక్కువ. బ్యాటరీ 8.5 కేడబ్ల్యూ ఎలక్ట్రిక్ మోటారుకు శక్తిని అందిస్తుంది. ఈ స్కూటర్ నాలుగు రైడ్ మోడ్‌లు ఉన్నాయి. ఎకో, రైడ్, డాష్, సోనిక్ రైడ్ మోడ్స్‌తో దూసుకుపోవచ్చు. వన్ ఎస్ సోనిక్ మోడ్‌లో 105 కి.మీ.ల గరిష్ట వేగాన్ని, 40 కి.మీల వేగాన్ని 2.5 సెకన్లలో అందుకోగలదు.

## మెగా ఐపీఎల్‌కి ముందు లుక్కు మార్చిన కింగ్ కోహ్లీ!



ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి. రెండు జట్లు కొత్త కెప్టెన్లతో బరిలోకి దిగుతుండటంతో, ఎవరి వ్యూహం నెగ్గుతుందో అని అభిమానులు ఎదురుచూస్తున్నారు.టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్నందున %=జదీ% ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించింది. జట్టులోని కొంతమంది ఆటగాళ్ళు నెట్స్‌లో చెమటలు చిందిస్తున్నారు. కానీ ఆర్సీబీకి ఫేస్ లాంటి విరాట్ కోహ్లీ మాత్రం ఇంకా టీమ్‌తో జత కట్టలేదు. కోహ్లీ త్వరలోనే జట్టులో చేరనున్నాడు.నిజానికి, ప్రతి ప్రధాన ఈవెంట్ ప్రారంభానికి ముందు విరాట్ కోహ్లీ తన హెయిర్ స్టైల్ మారుస్తాడు. కోహ్లీ చాలా సంవత్సరాలుగా ఈ ధోరణిని కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్ ప్రారంభానికి ముందు విరాట్ కోహ్లీ తన హెయిర్ స్టైల్ మార్చుకుంటున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు కోహ్లీ తన హెయిర్ స్టైల్ ను మార్చుకున్నాడు. ఆ సమయంలో, కోహ్లీకి ప్రఖ్యాత ఆస్ట్రేలియా సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ జోర్డాన్ టబాక్మాన్ కొత్త లుక్ ఇచ్చారు. ఇప్పుడు, భారతదేశపు ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్ కోహ్లీకి కొత్త లుక్ ఇచ్చాడు.ఆర్సీబీ జట్టు: రజత్ పాటిదార్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, యష్ దయాల్, జోష్ హాజిల్‌వుడ్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, లియామ్ లివింగ్‌స్టోన్, రసిక్ దార్, సుయాష్ శర్మ, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, నువాన్ తుషార, మనోజ్ భండాగే, జాకబ్ బెథెల్, దేవ్‌దత్ పడిక్కల్, స్వస్తిక్ చికారా, లుంగి న్గిడి, అభినందన్ సింగ్, మోహిత్ రాఠి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..